జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
## సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
మంగళవారం 10 ఫిబ్రవరి 2026 పేజీలు : 14






2 లో..

**కాంగ్రెస్‌తోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం**

## మెటీరియల్ పంపిణీలో ఎలాంటి ఇబ్బంది లేకుండా
# జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్



నల్లగొండ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ప్రతినిది )

మున్సిపల్ ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్ర శేఖర్ అన్నారు. సోమవారం ఆయన చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన చండూరు మున్సిపల్ ఎన్నికల డిఆర్సి సెంటర్ ను తనిఖీ చేశారు. స్టాచ్యుటరీ,నాన్ స్టాచ్యుటరి మెటీరియల్‌ను విభాగాల వారీగా లేబులింగ్ చేసి అమర్చాలని కలెక్టర్ చెప్పారు. ఎన్నికల సామాగ్రి రిజిస్టర్లు, చెక్‌లిస్ట్‌లను స్వయంగా పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. మెటీరియల్ రిసీవింగ్, ఇష్యూ ప్రక్రియలు పూర్తిగా మార్గదర్శకాలకు అనుగుణంగా జరిగేలా చూడాలని, సిబ్బంది రాగానే ముందుగా హాజరు తీసుకొని చెక్ లిస్ట్ లో ఉన్న ఎన్నికల సామాగ్రి లో ప్రతి వస్తువును అందేలా

...మిగతా 2లో

2 లో..



## కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

కోదాడ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

కోదాడను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



## ఏర్పాట్లు అన్ని
# పక్కాగా ఉండాలి..!

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

ఓట్ల లెక్కింపు కేంద్రం,స్ట్రాంగ్ రూం, డి ఆర్ సి కేంద్రాల పరిశీలన

2 లో..




## ఎన్నికల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ చంద్రశేఖర్

చండూరు , ఫిబ్రవరి 09(ప్రజా జ్యోతి):

చండూరు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చండూరు మున్సిపాలిటీలో ఎన్నికల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ పరిశీలించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను ఆయన స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో శ్రీదేవితో కలిసి సంబంధిత అధికారులను ఎన్నికల ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లేశం,ఎమ్మార్వో రమాకాంత్ శర్మ , ఎంపీడీవో యాదగిరి, ఆర్వోలు తదితర అధికారులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే మున్సిపాలిటీ అభివృద్ధి సాధ్యం

## – నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి

**హాలియా,ఫిబ్రవరి9(ప్రజా జ్యోతి)**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుతోనే హాలియా మున్సిపాలిటీ అభివృద్ధి చెందుతుందని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి అన్నారు. సోమవారం మొదటి వార్డు అభ్యర్థి గౌని రాజా రమేష్ యాదవ్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ఈ సందర్భంగా కార్నర్ మీటింగ్ లో మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.నిత్యం ప్రజల మధ్యలో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించే అభ్యర్థులకే ఓటు వేయాలన్నారు.ఫిబ్రవరి 11 న జరగబోయే మునిసిపాలిటి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఒకటవ వార్డు అభివృద్ధికి కృషి చేసే వ్యక్తి రాజా రమేష్ యాదవ్ ని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు కొండేటి మల్లయ్య, నరేష్ నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏర్పాట్లు అన్ని పక్కాగా ఉండాలి..!

## – సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

### ఓట్ల లెక్కింపు కేంద్రం,స్ట్రాంగ్ రూం, డి ఆర్ సి కేంద్రాల పరిశీలన



**మిర్యాలగూడ,ఫిబ్రవరి 09,( ప్రజాజ్యోతి ):**

రెండు రోజుల్లోజరగనున్న మునిసిపల్ సాధారణ ఎన్నికలు–2026 కు గాను ఏర్పాట్లన్నీ పక్కాగా చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్, జిల్లా ఉప ఎన్నికల అధికారి నారాయణ్ అమిత్ అధికారులు సిబ్బందిని ఆదేశించారు.మిర్యాలగూడ మునిసిపల్ లోని 48 వార్డుల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన (డి ఆర్ సి) ఎన్నికల సామాగ్రి పంపిణి,స్వీకరణ కేంద్రాన్ని మిర్యాలగూడ సోమవారం ఆయన పరిశీలించారు.అనంతరం అవంతిపురంలో మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన బ్యాలెట్ బాక్సును భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు. అక్కడ చేయాల్సిన అన్ని ఏర్పాట్లనుపర్యవేక్షించారు. 48 వార్డులకు గాను 144 పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాలకు ప్రెసైడింగ్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ప్రీసైడింగ్ ఆఫీసర్స్ కు ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లేందుకు బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్స్, ఇతర సామాగ్రిని మంగళవారం తీసుకు వెళ్లనున్నారు. వారి కోసం భారీగా షామియానాలను ఏర్పాటు చేశారు. వాటిని సబ్ కలెక్టర్ అమిత్ పరిశీలించి ఎలాంటి లోటు పాట్లు లేకుండా ఉండేందుకు తగు సలహాలు,సూచనలిచ్చారు. ఆయన వెంట మునిసిపల్ కమీషనర్ జి.శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, మేనేజర్ జి.జ్ఞానేశ్వరి, టిపిఎస్ కె.అంజయ్య, రెవిన్యూ శాఖ ఆర్ఐలు టి.రామకృష్ణ, బి.సత్యనారాయణ, కృష్ణయ్యలు ఉన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి

## కోదాడ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

## కోదాడను ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

## మంత్రి ఉత్తమ్

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

కోదాడ పురపోరులో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడం ఖాయమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 18వ వార్డు అభ్యర్థి ఉప్పగండ్ల శ్రీనివాసరావు గెలుపును కాంక్షిస్తూ వార్డులో పర్యటించిన మంత్రికి ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మున్సిపాలిటీకి నిధుల వరద వస్తుందని వివరించారు. శ్రీనివాసరావు వంటి కష్టపడే తత్వం ఉన్న నాయకుడిని గెలిపించుకుంటే వార్డు సమస్యలన్నీ తీరుతాయని అన్నారు. పట్టణ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ అభ్యర్థులందరినీ గెలిపించి సేవ చేసే భాగ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, గంట సత్యనారాయణ, ఉయ్యాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల పోలింగ్ మెటీరియల్ పంపిణీ లో ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)



చూడాలని అన్నారు. రిసెప్షన్ సెంటర్‌కు వచ్చే పోలింగ్ సిబ్బంది, అధికారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సిబ్బందికి సమయానికి భోజనాలు, తాగునీరు, సదుపాయాలు కల్పించాలని సిబ్బంది వాహన పార్కింగ్ కూడా ఏర్పాటు చేయాలన్నారు. విశ్రాంతి కోసం వేచి ఉండే ప్రదేశం, శౌచాలయాలు, విద్యుత్ సరఫరా, ఫ్యాన్స్, లైటింగ్ వంటి మౌలిక సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. భద్రతా పరంగా సెంటర్‌లో సీసీటీవీ పర్యవేక్షణ, పోలీస్ బందోబస్తు, పరికరాలు అందుబాటులో ఉండేలా చూడాలని, మెటీరియల్ భద్రతకు ఎలాంటి లోపాలు ఉండకూడదని తెలిపారు. సిబ్బంది సమన్వయంతో పనిచేసి, పోలింగ్ రోజు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెటీరియల్ పంపిణీ జరగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, సజావుగా జరగాలంటే ప్రతి స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆర్డీవో శ్రీదేవి, తహసిల్దార్ రమాకాంత్ శర్మ ,మున్సిపల్ కమిషనర్ మల్లేశం, ఎంపీడీవో బండారి యాదగిరి, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థులకు కంటి పరీక్షలు

## విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన వైద్య సిబ్బంది

**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

ఆలేరు మండలం టంగుటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్రీయ బాల సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల కంటి చూపును పరీక్షించాలని ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలో ఉచిత కంటి పరీక్ష శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కంటి చూపు లోపాలు ఉన్న విద్యార్థులను గుర్తించి తగు సూచనలు, అవసరం ఉన్నవారికి ఉచిత కళ్లద్దాలు అందజేయనున్నట్లు ప్రైమరీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గాయత్రి తెలిపారు. విద్యార్థులు ఎక్కువసేపు మొబైల్ టీవీ చూస్తే కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. చదువుతున్న సమయంలో సరైన వెలుతురు ఉండాలని, పుస్తకానికి కంటికి మధ్య అవసరమైన దూరాన్ని పాటించాలని కంటి చూపు మెరుగుపరచడానికి విటమిన్ ఏ పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవాలని అన్నారు. డాక్టర్ జయంత్, డాక్టర్ అనూష, స్కూలు ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి, ఉపాధ్యాయులు పారామెడికల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఉచిత కంటి పరీక్ష శిబిరం ప్రారంభించిన సర్పంచ్ గరిక సత్యనారాయణ



**రామన్నపేట ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి)**

పెన్షనర్స్ అసోసియేషన్ రామన్నపేట ఆధ్వర్యంలో మ్యాక్స్ విషన్ సూపర్ స్పెషాలిటీ కంటి హాస్పిటల్ ద్వారా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో కంటి పరీక్షలు జరిగాయని ఈ కార్యక్రమం సర్పంచ్ గరిక సత్య నారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాం రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎం.డీ.జమీరొద్దీన్,అశోక్ పెన్షనర్ అసోసియేషన్ కార్యదర్శి గోదాసు అంజయ్య, సూర్యనారాయణ కోశాధికారి,గోవర్ధనాచారి ఉపాధ్యక్షులు,బొడ్డు వెంకటేష్ జిల్లా కార్యదర్శి,ఎస్.నరసింహ టి పి సభ్యులు, ఎస్ రావు పాల్గొన్నారు.

# 12వ వార్డులో గుండపునేని పద్మావతి, నాగేశ్వరరావు విస్తృత ప్రచారం

## మరొక మారు కౌన్సిలర్ గా అవకాశం ఇవ్వండి

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపాలిటీ ఎన్నికల్లో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గుండపునేని పద్మావతి నాగేశ్వరరావు చివరి రోజైనా సోమవారం వార్డులో భారీగా తరలివచ్చిన కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల సహకారంతో వార్డ్ లో ఉన్న సమస్యలను



పరిష్కరించడంతోపాటు పేద ప్రజలకు కావలసిన సంక్షేమ పథకాలు అన్ని అందించేందుకు శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానన్నారు. తమ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుకు వేసి మరొకసారి తమను కౌన్సిలర్ గా ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించండి:

**కోదాడలో ఎమ్మెల్యే పద్మావతి రెడ్డితో కలిసి వార్డులలో మంత్రి సుడిగాలి ప్రచారం**

**రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేయడం ఖాయం**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వంద పడకల హాస్పిటల్‌తో కోదాడ రూపురేఖలు మారుస్తాం**

**అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తాం**

**కోదాడ అభివృద్ధికి కాంగ్రెస్ అంకితం**

**హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా పిలుపు**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**



**కోదాడ రూరల్, ఫిబ్రవరి 9 ( ప్రజాజ్యోతి)**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.సోమవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 18, 10, 13, 24, 25 మరియు 6వ వార్డులలో కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డితో కలిసి ఆయన ఉధృతంగా ప్రచారం



నిర్వహించారు. ఇంటింటికీ వెళ్ళి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రచార సభల్లో మంత్రి మాట్లాడుతూ, పట్టణాల సమగ్ర అభివృద్ధి కేవలం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నిలిచిపోయిన పనులన్నీ తమ ప్రభుత్వ హయాంలో పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు.పట్టణాల అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గతంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం వేగవంతం చేస్తోందని పేర్కొన్నారు.మంత్రి మాట్లాడుతూ పట్టణవాసుల చిరకాల కోరికలను నెరవేర్చే బాధ్యత తమదని హామీ ఇచ్చారు.పట్టణంలో మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతూ ఆధునిక అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు సకల వసతులతో కూడిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని వేగవంతం చేస్తామన్నారు.కోదాడ బస్టాండ్‌ను అత్యాధునిక హంగులతో, ప్రయాణికులకు అన్ని సౌకర్యాలు ఉండేలా ఆధునీకరిస్తామని హామీ ఇస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, కార్పొరేట్ స్థాయి విద్యను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చే బాధ్యత నాది ఎమ్మెల్యే ది అని తెలియజేశారు.ట్రాఫిక్ సమస్యలు లేకుండా పట్టణంలోని ప్రధాన రహదారులను వెడల్పు చేసి, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని,సొంత స్థలం ఉన్న అర్హులందరికీ ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తామని, ఇల్లు లేని వారికి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఎవరూ అధైర్యపడాల్సిన అవసరం లేదని, ప్రతి పేదవాడికి న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు."బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే అది వృథా ప్రయాస మాత్రమే. ప్రజల సంక్షేమం కోసం పని చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి" అని ఆయన పిలుపునిచ్చారు.పదేళ్ల కుటుంబ పాలనతో విసిగిపోయిన ప్రజలు, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ముఖ్యంగా సన్న బియ్యం పంపిణీ వంటి చారిత్రాత్మక నిర్ణయాలు పేదలకు ఎంతో అండగా నిలుస్తున్నాయని గుర్తు చేశారు.

## కోదాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ, గత కొన్ని రోజులుగా ప్రతి వార్డులో ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటున్నామని, పట్టణ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. 18, 24, 25, 6వ వార్డుల అభ్యర్థుల గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలని పిలుపునిచ్చారు.కోదాడ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో నిధులు మంజూరు చతెలిపారు. ప్రతి వార్డులో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం చేపడతామని,కోదాడలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని, ప్రత్యర్థి పార్టీలకు ఇక్కడ డిపాజిట్లు



కూడా రావని ధీమా వ్యక్తం చేశారు.మంత్రి మరియు ఎమ్మెల్యేల రాకతో ఆయా వార్డుల్లో పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వారికి ఘనస్వాగతం పలికారు.కోదాడ వీధులన్నీ కాంగ్రెస్ శ్రేణులతో కిక్కిరిసిపోయాయి. మహిళలు ఘనస్వాగతం పలికారు. ప్రచార గడువు నేటితో ముగియనుండటంతో, పార్టీ శ్రేణులు ప్రచారాన్ని హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్రావు, పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఆవుల రామారావు, మహబూబ్ జానీ, ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్తవరపు పాండురంగరావు,గంట సత్యనారాయణ, ఎస్కే బషీర్, కందుల కోటేశ్వరరావు, సుందరి వెంకటేశ్వర్లు, మండలపు శేషయ్య, ఎడవెల్లి బాల్ రెడ్డి, రామిని శ్రీనివాస్, ఈదుల కృష్ణయ్య, అంబడికర శ్రీనివాస్, పత్తిపాక కృష్ణ, కోదాడ పట్టణ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# స్వతంత్ర అభ్యర్థి జూకూరి విజయ అంజయ్య ప్రచారానికి కదం తొక్కిన వార్డు ప్రజలు

## జూకూరి విజయ, అంజయ్య ప్రచారానికి విశేష స్పందన



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల్లో 12 వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న జూకురి విజయ,అంజయ్య చివరి రోజైన సోమవారం ప్రచారం ముమ్మరం చేశారు. వార్డులో భారీగా తరలివచ్చిన ప్రజల నుంచి గడప,గడపకు తిరుగుతూ తమ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు వేసి ఆశీర్వదించవలసిందిగా ప్రజలను కోరారు. తాము నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామన్నారు. వార్డుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్ని అందే విధంగా చొరవ తీసుకుంటానన్నారు.

# 29,వ వార్డు అభ్యర్థి పోతంశెట్టి మంజులను భారీ మెజారిటీ తో గెలిపించండి

### కోటి రూపాయలతో వార్డు అభివృద్ధి చేస్తాను..

### మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



**భువనగిరి,ఫిబ్రవరి 9**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 29వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న,భువనగిరి మున్సిపాల్ మాజీ ఫ్లోర్ లీడర్ పోతంశెట్టి మంజుల గెలుపు లో భాగంగా కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు, ప్రయాణం,రైతులకు రుణమాఫీ, ఆరోగ్య శ్రీడబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణీ,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు.అలాగే కాంటెస్టెడ్ కౌన్సిలర్ ఇస్తియాక్ అహ్మద్ మాట్లాడుతూ గతం లో వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు పోతంశెట్టి మంజుల పేద ప్రజలకు,అత్యధిక ఇండ్లు ఇప్పిం చారని గుర్తు చేశారు.అలాగే 29వ వార్డు లో,గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా పోతంశెట్టి మంజులను భారీ మెజారిటీ తో గెలిపించుకొని 29వ,వార్డును ఆదర్శ వార్డుగా,తీర్చి దిద్దుకుం దామని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 2 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు.ఎన్నికల ప్రచారం లో గ్రంథాలయం చైర్మన్ అవేస్ చిష్టీ,మాజీ మున్సిపాలిటీ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్వర్లు నాయకులు రెహాన్, ఆసిమ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# సమ్మె నోటీసు అందజేసిన అంగన్వాడీ టీచర్లు ఆయాలు



**రామన్నపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**

ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడీ ఆయాలు టీచర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి రాము అంగన్వాడీ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు గట్టు లలిత తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు స్థానిక సిడిపిఒ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కనీస పనికి కనీస వేతనం చెల్లించాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, స్కీం వర్కర్లకు ఆరోగ్య భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అంగన్వాడి టీచర్లు హెల్పర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వర్కాల రేణుక, బోళ్ల కవిత వంగాల మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

## 28వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్

**కోదాడ టౌన్,ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 28వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తోట జ్యోతి శ్రీనివాస్ వార్డులో విస్తృతంగా పర్యటించారు. సోమవారం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్నేని వెంకటరత్నం బాబు, కార్యకర్తలతో కలిసి గడప,గడపకు తిరుగుతూ మున్సిపల్ ఎన్నికల్లో తమ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించవలసిందిగా ఓటర్లను కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను



కౌన్సిలర్‌గా గెలిపిస్తే వార్డు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, శక్తివంచన లేకుండా వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. మంత్రి, ఎమ్మెల్యే సహకారంతో సమస్యలన్నింటినీ పూర్తి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. వార్డును మరింత అభివృద్ధి చేసేందుకు హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఆదర్శప్రాయుడు చింతల వీరయ్య

## చింతల వీరయ్య మృతి రైతులకు, వర్తక వాణిజ్య వ్యాపార రంగాలకు తీరని లోటు

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

చింతల వీరయ్య మృతి రైతులకు,వర్తక వాణిజ్య వ్యాపార రంగాల వారితోపాటు, అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో గంధం బంగారు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విరయ్య సంస్మరణ సభలో వారు పాల్గొన్నారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, తెలంగాణ సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీ శంకర్, పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు లు వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరయ్య వ్యాపార రంగంలో విలువలు పాటించి ఎంతోమందికి ఉపాధి కల్పించి ఆదర్శప్రాయంగా జీవించారాని ఆయన సేవలను స్మరించారు. ప్రజలందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విలాస కవి రామరాజు, కృష్ణంరాజు, బండారు పుల్లయ్య, బుర్రి శ్రీరాములు, సరికొండ హనుమంత రావు, కుట్టే శ్రీనివాసరావు, చల్లా వెంకటేశ్వరరావు, అర్వపల్లి హనుమంతరావు, కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన మున్సిపల్ ప్రచార పర్వం.. చివరి రోజు హోరెత్తిన ప్రచారం



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

కోదాడ మున్సిపాలిటీలో ఎన్నికల ప్రచార పర్వం సోమవారంతో ముగిసింది. చివరి రోజైన నేడు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రచారం హోరెత్తింది. బ్యాండ్ బాజాలు, డప్పు చప్పుళ్లు, యువత కేరింతల మధ్య అభ్యర్థులు భారీ ర్యాలీలు నిర్వహించారు. ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, స్వతంత్ర అభ్యర్థులు తమ మద్దతుదారులతో కలిసి వీధుల్లో సందడి చేశారు. ఓటర్లను ఆకర్షించేందుకు అభ్యర్థులు స్వయంగా కార్యకర్తలతో కలిసి స్టెప్పులేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రేపు విరామం అనంతరం, బుధవారం ఉదయం నుంచే పోలింగ్ ప్రారంభం కానుంది.

# జానా రెడ్డి వెంటే ఆర్య వైశ్యులు

**హాలియా,ఫిబ్రవరి9(ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ ఆర్య వైశ్య సంఘం నాయకులు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి వెంటే ఉన్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య అన్నారు.సోమవారం మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి ని హాలియాలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు హాలియా పట్టణంలో వ్యాపారాలకు ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో చేసుకుంటున్నాము.మా ఆర్య వైశ్య సంఘం ఉమ్మడిగా ఉంటూ ఎటువంటి సమస్యలైన ఎదురైతే పెద్దలు కుందూరు జానారెడ్డి మీద నమ్మకం తో మేము ప్రశాంతంగా ఉన్నామని గుర్తు చేస్తూ కుందూరు జానారెడ్డి ని శాలువా తో సన్మానించారు.ఈ కార్యక్రమం లో అనుముల మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు వీరమల్ల కృష్ణయ్య నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి,ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు చిదళ్ళ లింగయ్య ,సాయిబాబా ఆలయం చైర్మెన్ త్రేలపోలు శేఖర్ వీరమల్ల కృష్ణయ్య,పాంపాటి శ్రీనివాస్,మున్సిపాలిటీ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మంచుకొండ ప్రభాకర్ మండల ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు బచ్చు వెంకన్న,పట్టణ యువజన



సంఘం అధ్యక్షుడు బచ్చు సతీష్ కుమార్, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కికొండూరు శోభన్ బాబు, మంచుకొండ వెంకటేశ్వర్లు ఆర్య వైశ్య యువజన సంఘం సభ్యులు పాల్గొనడం జరిగినది.

# 30,వ వార్డు అభ్యర్థి లయీఖ్ అహ్మద్ ను భారీ మెజారిటీ తో గెలిపించండి

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**30వ వార్డు లో రెండు కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తా**

**భువనగిరి,ఫిబ్రవరి9**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 30వ వార్డు,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న లయీఖ్ అహ్మద్ తో పాటు ఇతర వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే,ఎమ్మెల్యే మాట్లాడుతు కాంగ్రెస్ పార్టీ ముఖ్య మంత్రి,రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ,పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు,మహిళలకు ఉచిత బస్సు,ప్రయాణం,రైతులకు రుణమాఫీ,ఆరోగ్య శ్రీడబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం,పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అదే విధంగా మైనారిటీ లకు బ్యాంకు లింకేజి రుణాలు రేవంత్ రెడ్డి కా తోఫా షాదీ ముబారక్ లాంటి పథకాలు అనేక పథకాలు వచ్చాయని అన్నారు.అదే విధంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడు తూ గతం లో వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు లాయక్ అహ్మద్ పేద ప్రజలకుఅత్యధిక ఇండ్లు ఇప్పిం చారని గుర్తు చేశారు.అలాగే 30వ వార్డు లో గడప గడప కు కులమతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర



వర్గాల వారు,మన కౌన్సిలర్ లయీఖ్ అహ్మద్ ను భారీ మెజారిటీ తో గెలిపించుకొని 30వ,వార్డును ఆదర్శ వార్డుగా,తీర్చి దిద్దుతానని బడ్జెట్ రిలీజ్ చేస్తానని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 2 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో కౌసర్ అజహర్,బబ్బు,సల్మాన్ వాహెద్ కామిల్ కార్యకర్తలు పాల్గొన్నారు..

# మాత నగర్‌లో బిఆర్ఎస్ విజయమే లక్ష్యం

**ఖాజా షరీఫ్‌ను రికార్డు మెజార్టీతో గెలిపించాలి**

**బొల్లం మల్లయ్య యాదవ్ పిలుపు**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**



మాత నగర్ ప్రజలు మరోసారి బిఆర్ఎస్ పక్షాన నిలబడి అభివృద్ధికి



ముద్ర వేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. 27వ వార్డు మాత నగర్‌లో సోమవారం నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ అభ్యర్థి మహమ్మద్ ఖాజా షరీఫ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు స్పష్టమైన పిలుపునిచ్చారు.తెలంగాణ సాధన నుంచి పాలన వరకు టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికే పెద్దపీట వేసిందని ఆయన గుర్తు చేశారు. ప్రత్యర్థి పార్టీల హామీలు మాటలకే పరిమితమయ్యాయని, బిఆర్ఎస్ మాత్రం సంక్షేమాన్ని చేతల్లో చూపిందన్నారు. మాత నగర్ అభివృద్ధి విషయంలో బిఆర్ఎస్ పాలనలోనే స్పష్టమైన మార్పు కనిపించిందని చెప్పారు. మహమ్మద్ ఖాజా షరీఫ్ గురించి మాట్లాడుతూ... ప్రజల్లో తిరుగుతూ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారానికి కృషి చేసే నాయకుడు ఆయనని పేర్కొన్నారు. వార్డు అభివృద్ధి, మౌలిక వసతులు, పేదల సంక్షేమం లక్ష్యంగా పనిచేసే అభ్యర్థిని గెలిపించడం ప్రజల బాధ్యత అని అన్నారు.రాబోయే ఎన్నికల్లో టీఆర్ఎస్‌కు ఓటు వేయడం అంటే అభివృద్ధికి, స్థిరత్వానికి ఓటు వేయడమేనని స్పష్టం చేశారు. మాత నగర్ నుంచి బిఆర్ఎస్ విజయం సాధిస్తే ప్రత్యర్థి శక్తులకు గట్టి రాజకీయ సమాధానం అవుతుందని బొల్లం మల్లయ్య యాదవ్ వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఖాజా షరీఫ్‌కు మద్దతు ప్రకటించారు. మాత నగర్‌లో బిఆర్ఎస్ విజయం ఖాయమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ గెలుపు కోసం ఆర్యవైశ్యులు బైక్ ర్యాలీ

**హాలియా,ఫిబ్రవరి9 (ప్రజా జ్యోతి)**

హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు కోసం సోమవారం హాలియా పట్టణంలో ఆర్యవైశ్య సంఘం యూత్ హాలియా మార్కెట్ డైరెక్టర్ చిట్టిప్రోలు యశ్వంత్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య వైశ్యులంతా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసమే పనిచేయాలని అన్నారు..ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి లు ఆర్యవైశ్యుల మేలుకొరకు కృషి చేస్తారని తెలిపారు.పట్టణంలోని ఆర్యవైశ్యులంథా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేయాలని అభ్యర్థించారు.కార్యక్రమంలో చిట్టిప్రోలు రంజిత్, కొత్త మా శ్రీనివాస్,బచ్చు వెంకన్న, పొట్టుముత్తు వెంకటేష్,చిట్టిప్రోలు శ్రీధర్,బచ్చు సతీష్ కుంచకూరి ప్రభాకర్,మహేష్ ఆర్యవైశ్య సంఘం యూత్ పాల్గొన్నారు.



# 31,వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి సుమయ్య తబస్సుం ను భారీ మెజారిటీ తో గెలిపించండి

**మొదటి విడతలో 31వ వార్డులో కోటి రూపాయలతో అభివృద్ధి**

**భువనగిరి,ఫిబ్రవరి 9**

(ప్రజాజ్యోతి)భువనగిరి మున్సిపాలిటీ లోని 31వ, వార్డు,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా పోటీ,చేస్తున్న సుమయ్య తబస్సుం షఫీఖ్ అహ్మద్ (జావీద్) గెలుపు లో భాగంగా,డీసీసీ మాజీ ప్రధాన,కార్యదర్శి ఎండీ మజహర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆబెద్ అలీ ఆధ్వర్యంలో,ఎన్నికల ప్రచారం నిర్వహించ దం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ప్రజాపాలన లో అనేక సంక్షేమ పథకాలు వచ్చాయాని అందులో ఉచిత కరెంట్,రేషన్ కార్డులు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు రుణమాఫీ ఆరోగ్య శ్రీ డబ్బులు 10లక్షలు రెట్టింపు,ప్రజలకు సన్న బియ్యం పంపిణి,డబల్ బెడ్ రూం ఖాళీ స్థలాలకు 5లక్షల,ఋణం వంటి అనేక రకాల పథకాలతో ప్రజలు సంతోషం గా ఉన్నారని అన్నారు. అదే విధంగా గతం లో 30,వ వార్డు కౌన్సిలర్ గా ఉన్నప్పుడు శఫీఖ్ అహ్మద్ పేద ప్రజలకు అత్యధిక ఇండ్లు ఇప్పించారని గుర్తు చేశారు. అలాగే 31వ,వార్డు లో గడప గడప కు కుల మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావాలంటే మైనారిటీ లు మరియు ఇతర వర్గాల వారు,మన కౌన్సిలర్ గా సబిహా సుల్తానా షఫీఖ్ అహ్మద్ ను గెలిపించుకొని 31వ,వార్డును ఆదర్శ వార్డుగా తీర్చి దిద్దుకుం దామని అన్నారు.ఓటరు మహాశ యులు చెయ్యి గుర్తు సిరియల్ నెంబర్ 3 పై అత్యధిక ఓట్లు వేసి భారీ మెజారిటీ



తో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం లో మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్, ఎండీ మజహర్ డీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి షాదీఖానా చైర్మన్ ఎండీ ఏజాస్,ఎండీ హామెద్,నాయకులు జలీల్ షరీఫ్ఎండీ సలీం,ఎండీ మసూద్,ఎండీ సలీం,వసీమ్ ఎండీ అప్పు,మహిళా నాయకురాలు మాటూరి అచ్చాలు, బానోత్ అనూష బానోత్ నరేందర్ ఖలీఖ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మంత్రి ఉత్తమ్ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి తోనే కోదాడ అభివృద్ధి సాధ్యం చైర్పర్సన్ తిరుపతమ్మ

**రెండవ వార్డు స్వతంత్రఅభ్యర్థి నీ విరమింపజేసినచైర్ పర్సన్ వేపూరి**

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

కోదాడ నియోజకవర్గము అన్ని విదాలుగా అభివృద్ధి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం కోదాడ మున్సిపల్ పరిధిలోనే రెండో వార్డులో పుట్టబంతి తిరుపతిరావు



స్వతంత్ర అభ్యర్థిగా ప్రచారం నిర్వహిస్తున్నాడు. స్వతంత్ర అభ్యర్థి తిరుపతరావును పిలిచి కౌన్సిలర్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నియమించిన వ్యక్తికి సపోర్టుగా ఉండి ప్రచారం నిర్వహించాలని స్థానిక నాయకులు ముస్తఫా కోఆర్డినేటర్లతో కలిసి స్వతంత్ర అభ్యర్థికి నచ్చుజెప్పి ప్రచారాన్ని విరమింప చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థి రాయపూడి కాటంరాజుకు తిరుపతిరావు పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ 35 వార్డులలో నిలబడిన కౌన్సిలర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. 1100 వందల కోట్ల రూపాయలతో కోదాడలో అభివృద్ధి కార్యక్రమాలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి చేపడుతున్నారని విద్య, వైద్యం, డ్రైనేజ్, తాగునీరు, సాగునీరు, సిసి రోడ్లు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు అన్నారు. అవినీతి పాలన లేకుండా ప్రజలకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు జరుగుతున్నాయని సన్న బియ్యం రేషన్ కార్డ్ ఉచిత విద్యుత్ ఉచిత బస్సు రుణమాఫీ 500 రూపాయలకే గ్యాస్ ఉద్యోగకాశాలు సంక్షేమ కార్యక్రమాలు ఇస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దేని అన్నారు. పట్టణ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బత్తినేని హనుమంతరావు,షేక్ నిజాం, బానోత్ బాబు నాయక్, కిన్నెర నాగయ్య వేపూరి సుధీర్, షేక్ ముస్తఫా, ఎలుగూరి నాగరాజు విజయ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గుంజలూరు గ్రామంలో స్త్రీ శక్తి భవన్‌కు శంకుస్థాపన



**చివ్వెంల ఫిబ్రవరి 09 (ప్రజాజ్యోతి):**

చివ్వెంల మండలం గుంజలూరు గ్రామంలో మహిళల సంక్షేమం,స్వయం ఉపాధి,సాధికారత లక్ష్యంగా స్త్రీ శక్తి భవన్ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ బొల్లికొండ సైదులు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలోని మహిళలు ఆర్థికంగా బలపడాలంటే ఇలాంటి సదుపాయాలు అవసరం.స్త్రీ శక్తి భవన్ ద్వారా మహిళలకు శిక్షణ,సమావేశాలు,స్వయం ఉపాధి కార్యక్రమాలు నిర్వహించుకునే అవకాశం ఉంటుంది.మహిళలు తమ హక్కులు తెలుసుకొని,స్వతంత్రంగా ఎదగేందుకు ఈ భవన్ ఒక కేంద్రంగా నిలుస్తుంది.ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామస్థాయిలో సమర్థంగా అమలు చేయడమే మా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ రాహుల్,వార్డు సభ్యులు పెదపోలు చందన వీరయ్య గౌడ్,కొనకంచి మల్లయ్య,కొప్పు సైదులు,బొల్లికొండ దుర్గయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ శ్రీనివాస్,మాజీ సర్పంచ్ సుంకరి గురవయ్య,దొనకొండ వీరయ్య,కాంగ్రెస్ మండల యువజన నాయకులు దొనకొండ మహేష్,మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకరి ఉపేందర్ వర్మ సంగిరెడ్డి లింగారెడ్డి,కొప్పు వీరస్వామి,కొప్పు భద్రాద్రి,యక్కటి శ్యామ్ సుందర్ రెడ్డి,ఐతరాజు రామ్మల్లు,కొనకంచి శ్రీను,పెదపోలునారాయణ, వడ్లకొండ హరీష్,కొప్పు శ్రీను,సంఘ బంధం లీడర్లు కొనకంచి అంజమ్మ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మి,వివికే మయూరి,మహేశ్వరి,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికే పట్టం కడతాం

**టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి,**

**సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీర్ల శంకర్,**

**జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి**

**ఆలేరు ఫిబ్రవరి 9( ప్రజాజ్యోతి)**

ఆలేరులో అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ చేసిందని అందుకు అభివృద్ధి చేసిన వారికే పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని సర్పంచ్ల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బీర్ల శంకర్, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆలేరులో ఓటర్లు ప్రతి కులానికి చెందిన వారు ఉన్నారని ప్రభుత్వం ప్రతి కులానికి సహాయం చేసిందన్నారు. ఇటీవల పద్మశాలిలకు లోనూ రుణమాఫీ చేశామన్నారు. మైనార్టీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుందన్నారు. ఎస్సీ సామాజిక వర్గం అంటేనే కాంగ్రెస్ పార్టీ అని వివరణ ఇచ్చారు. ఆలేరులో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు డ్రైనేజీలు లేక అస్తవ్యస్తంగా తయారైంది అన్నారు. గతంలో మున్సిపల్ చైర్మన్ గా ఉన్న వ్యక్తి అసలు ఏం పని చేశాడో చూపించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందన్నారు. అందుకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేసిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిందన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. అందుకు చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో ప్రతి ఒక్కరిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎజాస్, మాజీ ఎంపీపీ అశోక్, మాజీ ఎంపీటీసీ ప్రశాంత్ ,బీజన భాస్కర్, ముదిగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు



# కామ్రేడ్ కోలాహలం పున్నం రాజు ఆశయాలను సాధించాలి

**మఠంపల్లి ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో అమరజీవి కామ్రేడ్ కోలాహలం పున్నం రాజు 38వ వర్ధంతి సందర్భంగా సిపిఎం మరియు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి.కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు పాల్గొని మాట్లాడుతూ పున్నం రాజు ఆశయా సాధన కొరకు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మలోతు బాలు నాయక్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండు,పల్లె వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కోలాహలం కృష్ణంరాజు, మాజీ సర్పంచ్ కోలాహలం నరసింహారాజు, పున్నం రాజు అభిమానులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను తనిఖీ చేసిన ఎంపీడీవో సునీత



**నూతనకల్.ఫిబ్రవరి 09 (ప్రజా జ్యోతి):**

మండల పరిధిలోని కొత్త తండా గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఎంపీడీవో సునీత పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు అనంతరం గ్రామపంచాయతీలోని రికార్డులను పరిశీలించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీను నాయక్ పంచాయతీ కార్యదర్శి ప్రవళిక ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# 10 వ వార్డులో పోరెడ్డి జయ గెలిపించాలి

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జల్లి నరసింహులు**



**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో పదవ వార్డులో పో రెడ్డి జయ శ్రీనివాస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను పార్టీ జిల్లా నాయకులు జెల్లీ నరసింహులు కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో గడపగడప తిరుగుతూ ప్రచార నిర్వహించి ఈ సందర్భంగా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీస ప్రవీణ్, బోడ మహేష్, షాబుద్దీన్, గొర్రె మియా, జింకల భరత్, నామాల వెంకటేష్, అజీమ్, రఫీ, సల్మాన్ ,ఇసాక్, రాయిసు, వరుణ్ కాశి, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ డిఎం కు వినతి

రాజాపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి జనగామ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సౌకర్యము కల్పించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ బొడ్డు భాస్కర్ ఉపసర్పంచి రావి కొండల్ రెడ్డి లతోపాటు పలువురు జనగామ డిపో మేనేజర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొడ్డు భాస్కర్, ఉప సర్పంచ్ రావి కొండల్ రెడ్డి, రాగుల బాలయ్య, పెంటపర్తి రవీందర్ రెడ్డి, పాండవుల నరేందర్ తదితరులు పాల్గొన్నారు



# చండూరు మున్సిపల్ ఎన్నికల సమరభేరి

## ముఖ్యఅతిథిగా: మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం

**చండూరు ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి)**

చండూరు మున్సిపల్ ఎన్నికల కార్నర్ మీటింగ్ చండూరు సమరభేరి లో పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం పాల్గొన్నారు. అంగడిపేట నుండి చండూరు పట్టణం సెంటర్ వరకు భారీ ర్యాలీ తో సభా ప్రాంగణం రావడం జరిగింది. ఈ ఒక సభకు అధికంగా తరలివచిన కాంగ్రెస్ నాయకులు మహిళలు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ చండూరులో చాలా సమస్యలున్నాయి వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత నాది చండూరు పట్టణంలోని 9 వార్డులో కాంగ్రెస్,1 వార్డు సిపిఐ మిత్రపక్ష సభ్యులను గెలిపించండి నేను అభివృద్ధి చేసి చూపిస్తా మునుగోడు ఉప ఎన్నిక తర్వాత ఇక్కడ ఓటు విలువ పెరిగింది.నా ఎమ్మెల్యే పదవి త్యాగం వల్ల నాకు అన్యాయం జరిగిన మునుగోడు ప్రజలకు న్యాయం జరిగింది. దోపిడీకి వ్యతిరేకంగా,అవినీతికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన గొంతు వినిపించే పరిస్థితి వస్తే నేను ముందుంటా, కాంగ్రెస్ ప్రజా పాలనలో రేషన్ కార్డులు ఇచ్చాము సన్న బియ్యం ఇస్తున్నాం,చండూరు మున్సిపాలిటీలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలందరికీ త్వరలోనే ప్రభుత్వ భూమిని గుర్తించి ఇల్లులు కట్టిస్తా రాజగోపాల్ రెడ్డి తెలంగాణ ప్రజలకు అన్యాయం జరుగుతుంటే కొట్లాడుతూనే ఉంటాను పేద ప్రజల కోసం పోరాడుతూనే ఉంటా చండూరులో ఇప్పటివరకు 10శాతం అభివృద్ధి మాత్రమే జరిగింది ఇంకో 90శాతం అభివృద్ధి చేసుకోవాలి నా బలం బలగం మునుగోడు ప్రజలు మీరు నా వెంట ఉంటే ఎంత దూరమైనా వెళ్తా కొట్లాడుతా.కాంగ్రెస్ పార్టీని గెలిపించండి మీ అభివృద్ధి కావాలంటే మీరు కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి అభ్యర్థులను గెలిపించాలని తెలిపాడు.

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ఈ బహిరంగ సభ చూసిన తర్వాత ప్రత్యర్థి వాళ్లకి ఓటు అడిగే నైతిహక్కు కూడా ఉంటుందా అని రాష్ట్రంలో పెద్ద ప్రజాబలం కలిగిన నేత రాజగోపాల్ రెడ్డి ప్రజల కోసం తపన పడుతున్న నాయకుడు రాజగోపాల్ రెడ్డి తన శక్తి కొలది ప్రజల కోసం రాత్రి బవులు పనిచేస్తున్న వ్యక్తి ఈ ఎన్నికల్లో టిఆర్ఎస్ గల్లంతవ్వాలి అని మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు రాష్ట్రంలో ముఖ్యమంత్రి స్థాయిగా అధికారులతో మాట్లాడి పనులు చేయిస్తున్నారు. కాంగ్రెస్ మద్దతుతోనే నేను శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యాను,నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా సాగు త్రాగునీరు ప్రాజెక్టులతో పాటు రోడ్ల అభివృద్ధి విద్యుత్తు ఆధునీకరణ కోసము కలిసి పని చేస్తాం అని సత్యం మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సంధ్యా రెడ్డి మాట్లాడుతూ,మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి బెల్ట్ షాపుల్ని రద్దు చేసిన ఘనత రాజన్నకే చెందిందని,రాజగోపాల్ అన్న ప్రేమ మునుగోడు కు చాలా అవసరం రాజగోపాల్ అన్న సేవలను తెలంగాణ సమాజం కోరుకుంటుంది.మహిళల ఆత్మగౌరవం కోసం రాజన్న అడుగు ముందుకేసి బెల్ట్ షాపులను నిర్మూలిస్తున్నాడు ఆమె



సభను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిసిసిబి మాజీ అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,చండూరు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, పుర చైర్మన్ 6వ వార్డు అభ్యర్థి కోడి శ్రీనివాసులు,1 వార్డు అభ్యర్థి కల్లెట్ల చంద్రకళ,2 వార్డు అభ్యర్థి బుషిపాక వాసు,3 వ వార్డు అభ్యర్థి దొటి సుజాత,4 వ వార్డు అభ్యర్థి జెల్లా ధనమ్మ, 5వ వార్డు అభ్యర్థి కాట్రోత్ సుగుణ,7 వ వార్డు అభ్యర్థి కోడి సుష్మ,8 వ వార్డు అభ్యర్థి భూతరాజు దశరథ, 9 వ వార్డు అభ్యర్థి కలిమికొండ పారిజాత,10 వ వార్డు అభ్యర్థి కటకం రమేష్ తోపాటు నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయడం జరిగింది.

# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

**మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**

**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఎన్నికలలో ఏడో వార్డు అభ్యర్థి బింగి లతా రవి కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో గడపగడప తిరుగుతూ ఈ సందర్భంగా ఓట్లు అభ్యర్థిస్తూ అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 420 దొంగ హామీలు ఇచ్చి ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. అందుకు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. ఆలేరులో



కారు జోరుగా ఉంది అన్న సంగతి గుర్తు చేశారు. ఆలేరులో గులాబీ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇన్చార్జి మొగలగానీ మల్లేశం , మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనంతుల జంగారెడ్డి , కొలుపుల హరినాథ్, యాట విజయలక్ష్మి, మోటకొండూరు భూమండ్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆలేరులో 12 మున్సిపాలిటీలు కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుంది

**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు ప్రతి ఒక్కరు సమస్య తీరుస్తున్నది ఆలేరు మున్సిపాలిటీలో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఆదరిస్తారని అందుకు కాంగ్రెస్ పార్టీ 12 మంది అభ్యర్థులు అత్యధిక మెజార్టీతో గెలుపొంది మున్సిపల్ చైర్మన్ పీఠం కైవసం చేసుకోబోతుందని ఓబిసి రాష్ట్ర నెంబర్ ఎగిడి శ్రీశైలం అన్నారు, సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కేంద్రంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కులానికి సహాయం చేసిందన్నారు అందుకు ప్రతి కులానికి చెందిన ఓటరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం యాదగిరి, బాలరాజు, సాయి, వంశీ ,మధు ,వెంకటేష్ ,శ్రీను ,బాలరాజు, సందీప్ ,శ్రీను , సాయి సాయి తదితరు పాల్గొన్నారు.



# బేగంపేట ఉన్నత పాఠశాలలో కుష్టు వ్యాధి నివారణ కోసం ప్రత్యేక కార్యక్రమం

రాజాపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)రాజపేట మండల వైద్యాధికారి మోజస్ అధ్యర్యంలో గాంధీజీ వర్ధంతిని పరిష్కరించుకొని సోమవారం కుష్టు వ్యాధి పై అవగాహన కార్యక్రమశీ బేగంపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. హేచ్. ఈ. ఓ. భీకునాయక్ విద్యార్థులకు కుష్టువ్యాధి అవగాహన కల్పించి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలను నెరవేర్చాలని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ నోడల్ అధికారి అనిత, టీబి సూపర్ వైసర్ జ్యోతి సూపర్వైసర్లు ప్రేమలత, విజయలక్ష్మి, పాల్గొన్నవారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభ, పాఠశాల సిబ్బంది, ఏఎన్ఎం దయమని ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఔరవాణి చెరువు నింపితే రైతులందరికీ మేలు ..:ముప్పిడి మారయ్య



నార్కట్ పల్లి, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి ) సోమవారం నార్కట్ పల్లి మండలంలోని ఔరవాణి గ్రామం లో ఉన్నటువంటి చెరువును సామాజిక ఉద్యమకారుడు ముప్పిడి మారయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ముప్పిడి మారయ్య మాట్లాడుతూ... ఔరవాణి చెరువు నిండితే గ్రామంలో ఉన్నటువంటి రైతులకు మేలు జరుగుతుందని అందుకు గ్రామ రైతులు పుర: ప్రముఖులు ప్రజాస్వామ్య వాదులందరూ సహకరించాలని రైతులందరూ బాగుపడాలంటే ఏ విధంగానైనా చెరువులో నీళ్లు తేవాలని ఆయన గ్రామ ప్రజల్ని సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లను కోరారు. అదేవిధంగా మన నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో కాంట్రాక్టర్ గాని, ఏడి గాని మీ అందరి సహకారంతో ఈనెల 10, 11వ తేదీ తారీకు నాడు కాలువ తీసి ప్రారంభించాలని మంచి ఆలోచనతో ముందడుగు వేయాలని కోరారు. ఎన్నికలు ఒకటే ప్రామాణికం కాదని ఎన్నికలలో ఓడిపోయిన వ్యక్తి కాలువలను పూడ్చడానికి కుట్ర చేస్తున్నాడని చెరువులోకి వచ్చే నీరును రానివ్వకుండా కాలువలను పూడ్చడం జరిగిందని అలాంటి కుట్రలు కుతంత్రాలు పెట్టుకోకుండా గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని అందుకు గ్రామంలో ఉన్న ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.

# ముగిసిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ప్రచారం

## మూగబోయిన మైకులు

## 48 గంటలు నిశ్శబ్ద కాలం

## రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలు పాటించాలి

**నల్గొండ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి)**

తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సోమవారం 5గంటలతో తెరపడింది. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 48 డివిజన్లో గల్లీగల్లీల్లో మారుమోగిన మైకులకు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తాళం వేసింది. దీంతో తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో ప్రచారానికి ఎన్నికల సంఘం విధించిన గడువు కొద్ది సేపటికి ముందే ముగిసింది. ఈరోజు సాయంత్రం 5 గంటలతో ఎన్నికల ప్రచారంకు ముగింపు పలికడంతో ఎన్నికల సంఘం విధించిన పోలింగ్‌కు ముందు 48 గంటల నిశ్శబ్దకాలం అమల్లోకి వచ్చింది. ఎట్టకేలకు మున్సిపల్ ఎన్నికల పరిధిలో అన్ని రకాల ప్రచారాలపై నిషేధం అమలులోకి రావడంతో ర్యాలీలు,సభలు, ఊరేగింపులకు అనుమతి లేదని, టీవీ, సినిమా, మ్యూజిక్ షోలు ద్వారా ప్రచారం నిషేధం అమలులోకి రావడం, సోషల్ మీడియా, మొబైల్ ఫోన్ ప్రచారాలపై కూడా ఆంక్షలు ఆరంభమయ్యాయి. నిబంధనలు ఉల్లంఘిస్తే 2 సంవత్సరాల జైలు లేదా జరిమానా విధిస్తామంటూ ఎన్నికల సంఘం హెచ్చరిస్తోంది. రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలు పాటించాలని స్పష్టం చేస్తోంది.

### మూగబోయిన మైకులతో నిశ్శబ్దంలోకి మున్సిపాలి టీలు...

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం నేటితో ముగియనుంది. సోమవారం సాయంత్రం 5 గంటకు ప్రచారానికి ఫుల్ స్టాప్ పడింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11వ తేదీన రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 నగరపాలక సంస్థలకు పోలింగ్ జరగనున్నాయి. అన్ని రాజకీయ పార్టీల శ్రేణు లు, అగ్రనేతలు ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ ప్రచార కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య ఆరో పణలు, ప్రత్యారోపణలు, విమర్శలు, ప్రతి విమర్శలతో హోరెత్తిశీది. సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగి యడశీతో మైకులు మూగబోయాయి. అగ్రనేతలతో పాటు ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు అంతా ఇంటికి తిరుగు పయనమయ్యారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆఖరి రోజు ప్రచారంలో అన్ని పార్టీల అగ్రనేతలు, స్థానిక నేతలు ప్రజలను తమ వైపునకు తిప్పుకునేందుకు తమ వంతు విశ్వప్రయత్నాలు కొనసాగించారు. అదే విధంగా ఈ నెల 11వ తేదీ ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర ఎన్నికల సంఘం పర్యవేక్షి స్తోంది. కాగా హోరా హోరీగా జరిగిన మున్సిపల్ ఎన్నికల ఫలితాలు ఫిబ్రవరి 13వ తేదీన శుక్రవారం వెలువడనున్నాయి.




# కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

అడ్డగూడూరు ఫిబ్రవరి 9( ప్రజా జ్యోతి)--:

యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో ఈనెల 14,15,16, 17 వ తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడోత్సవాల కరపత్రాలను నిర్వాహకులుసోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆవిష్కరించారు ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్రీడలు మండల యువత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు కనుమరుగవుతున్న కబడ్డీ ఆటలను బతికించాలనే ఉద్దేశంతోనే ఈ క్రీడలు జరుగుతున్నాయని అన్నారు. నేడు యువత ఆన్లైన్ గేమ్స్, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, మద్యానికి బానిసలై జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు యువత చెడు వ్యసనాలకు వెళ్లకుండా మంచి మార్గంలో ప్రయాణించాలనే ఉద్దేశంతోనే ఈ కబడ్డీ క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా 17 వ తేదీన మాదక ద్రవ్య ద్రవ్యాల గురించి అవగాహన సదస్సు కార్యక్రమం అనంతరం క్రీడల్లో గెలుపొందిన జట్లకు మొదటి బహుమతిగా రూ. 30,116, రెండవ బహుమతిగా రూ.25 ,116, మూడవ బహుమతిగా రూ. 15,116, నాలుగవ బహుమతిగా రూ 10,116, నగదు బహుమతి తో పాటు షీల్డ్ అందజేయ౦నున్నట్లు తెలిపారు. పూర్తి వివరాల కొరకై 93915 81613 , 7013066021, 9640302940, 8341276039 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్, చేడే మహేందర్, పూలపల్లి సోమిరెడ్డి,బొమ్మగాని లక్ష్మయ్య, వలంభట్ల మధు, పూల పెల్లి రాజశేఖర్ రెడ్డి, బాలెంల మల్లయ్య, బాలెంల బాబు, నరేష్, నిర్వాహకులు మేకల పవన్, కోకా ఉమేష్, పోలేపాక ఉపేందర్, పెరుమాండ్ల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# తండ్రి జ్ఞాపకార్థం అంగన్వాడి కి సిలిండర్, పొయ్యి బాహూకరించిన సర్పంచ్.

**రాజాపేట ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**

రాజాపేట మండలం మొల్లగూడెం గ్రామంలోని అంగన్వాడి స్కూల్ కు సర్పంచ్ జెన్నపల్లి బాలరాజు రెడ్డి తన తండ్రి జన్నపల్లి లక్ష్మారెడ్డి జ్ఞాపకార్థం సోమవారం సిలిండర్, పొయ్యిని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ శ్రీకాంత్, చైర్మన్ రెడ్డబోయిన పోచమ్మ, పంచాయతీ కార్యదర్శి చక్రధరి, రవీందర్ రెడ్డి గ్రామ ఉన్నారు. సర్పంచి జెన్నపల్లి బాలరాజు రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు.



# మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

## కోదాడలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్

## విద్యార్థులు కష్టపడి చదివి నూటికి నూరు మార్కులు సాధించాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**కోదాడ రూరల్, ఫిబ్రవరి 9 ( ప్రజా జ్యోతి)**

కోదాడ మున్సిపాలిటీలో ఈ నెల 11న జరగనున్న ఎన్నికల







దృష్ట్యా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. సోమవారం స్థానిక సీసీ రెడ్డి కాన్వెంట్ నందు ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ (డిస్ట్రిబ్యూషన్) కేంద్రాన్ని ఆయన సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల వద్ద సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, భోజనం, లైటింగ్ మరియు టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. బ్యాలెట్ బాక్సులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే సిబ్బందికి అప్పగించాలని, పోలింగ్ కేంద్రాలకు సామగ్రిని తరలించే సమయంలో తప్పనిసరిగా ఎస్కార్ట్ వాహనాలను ఉపయోగించాలని సూచించారు.

**విద్యార్థులతో ముఖాముఖి:**

అనంతరం తమరబండపాలెం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. పదవ తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. త్వరలో జరగనున్న వార్షిక పరీక్షలను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులు పట్టుదలతో చదవాలని, ముఖ్యంగా సైన్స్, మ్యాథ్స్, ఇంగ్లీష్ సబ్జెక్టులపై ప్రత్యేక శ్రద్ధ చూపి నూటికి నూరు మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఈ పర్యటనలో ఆర్డీఓ సూర్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ రమాదేవి, తహసిల్దార్ వజిద్ అలీ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్లపై ఉక్కుపాదం

**నూతనకల్, ఫిబ్రవరి 9 (ప్రజాజ్యోతి):**

మామిడి తోటలో పేకాట ఆడుతున్న ఐదుగురిని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని ఎడవెల్లి గ్రామంలో మామిడి తోటలో గ్రామానికి చెందిన తలారి జానయ్య వనం వెంకటేష్ బొప్పని రమేష్ పిట్టల మనోజ్ సోము ఆంజనేయులు లు పేకాట ఆడుతుండగా వచ్చిన సమాచారం మేరకు సిబ్బందితో దాడులు నిర్వహించి నాలుగు సెల్ ఫోన్లు రూ.1500 నగదును సీజ్ చేసి ఐదుగురుని అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు.

# పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకం

## జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్

## సరంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**నల్లగొండ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి )**

పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య చాలా కీలకమని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ అన్నారు. సోమవారం మర్రిగూడ మండలం, సరంపేట గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అంగన్వాడి స్కూలును సందర్శించి పిల్లలతో మాట్లాడి చదువు పౌష్టికాహారం వివరాలు అడిగి తెలుసుకొని, అక్షరాలు--సంఖ్యలు చెప్పిస్తూ ప్రోత్సహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అమలవుతున్న విద్యా కార్యక్రమాలు, పోషణాహార వివరాలు, హాజరు పరిస్థితి తదితర అంశాలపై అక్కడ ఉన్న అంగన్వాడి ఆయాలతో వివరాలు తెలుసుకున్నారు. పిల్లల భవిష్యత్తుకు ప్రాథమిక విద్య ఎంతో కీలకమని , వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు ఎప్పటికప్పుడు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఏం తిన్నారు? ఏం పెట్టారు? అని అడిగారు. దానికి పిల్లలు సమాధానం చెప్తూ పప్పు పెట్టారు అని చెప్పారు.ఏ ఫర్ ఆపిల్, బి ఫర్ బాల్, సి ఫర్ క్యాట్ ,డి ఫర్ డాగ్ అని, 1 నుండి 20 వరకు అంకెలు



అడిగారు. తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య , సిపిడిఓ సక్కుబాయి ,మునుగోడు సిడిపీవో కలెక్టర్ వెంట ఉన్నారు.



# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి .. బీర్ల ఫౌండేషన్ చైర్మన్ అనిత

**ఆలేరు ఫిబ్రవరి 9 ప్రజాజ్యోతి**

మున్సిపల్ ఎన్నికలలో ఆలేరులో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆలేరు ఓటర్లను బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బిర్లా అనిత కోరారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఎన్నికలలో భాగంగా గడపగడప ప్రచారం తిరుగుతూ ఓటర్లను కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీని ఆదరించినట్లయితే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. ఒకటో వార్డు కౌన్సిలర్ చింతలపాని సునీత శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, బోయిని ఝాన్సీ ,వసుంధర, మహిళలు తదితరులు పాల్గొన్నారు



# ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం

**నల్లగొండ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి ప్రతినిది )**

రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ నేపథ్యంలో, ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు జెడ్పి సమావేశ మందిరంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్, టీ--పోల్ ఎంట్రీ విధుల్లో పాల్గొనే సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (ఎల్బి) హాజరై, ఎన్నికల విధులను కట్టుదిట్టంగా పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ ట్రైనర్ సోమయ్య నిర్వహించి, సిబ్బంది విధులు, బాధ్యతలు, కార్యాచరణ విధానాలను వివరంగా వివరించారు.



# మహేంద్ర ట్రాక్టర్ దసరా--దీపావళి బంపర్ డ్రా

### విజేతలకు బహుమతుల ప్రదానం

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 09(ప్రజాజ్యోతి):రైతుల సంక్షేమమే లక్ష్యంగా మహేంద్ర ట్రాక్టర్ సంస్థ దసరా--దీపావళి పండుగల సందర్భంగా నిర్వహించిన బంపర్ డ్రా కార్యక్రమం





సూర్యాపేటలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డ్రా ద్వారా ఎంపికైన విజేతలకు మహేంద్ర ట్రాక్టర్ సంస్థ ప్రతినిధులు బహుమతులు అందజేశారు. 15 ట్రాక్టర్ల కొనుగోలు పై లక్కీ డ్రా నిర్వహించడం జరిగింది. పండుగల వేళ వినియోగదారులకు ప్రత్యేక ప్రోత్సాహకంగా ఈ బంపర్ డ్రాను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. మహేంద్ర ట్రాక్టర్ల నాణ్యత,విశ్వస నీయతపై రైతులు ఉంచుతున్న నమ్మకానికి ఇది నిదర్శనమని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో కూడిన ట్రాక్టర్లు,ఉత్తమ సేవలతో రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటామని వెల్లడించారు. మోతే మండలం భూక్య వెంకన్న,చివ్వేంల మండలం ధరావత్ శంకర్, మడి పడగా ఉపేందర్,ఆత్మకూర్ (ఎస్) మండలం పులుసు పరమేష్ గౌడ్,మద్దిరాల అల్లి చంద్రయ్య 5 హోండా షైన్ బైక్ లు గెలుపొందారు. 5 లక్కీ కస్టమర్స్ రెండు గ్రాముల గోల్డ్ కాయిన్స్ 5 కస్టమర్స్ కి మొబైల్స్ మిగిలిన 60 మంది కస్టమర్స్ కి మూడు గ్రాముల సిల్వర్ కాయిన్స్ అందజేశారు. శ్రీనివాస మెకానికల్ వర్క్స్ కోదాడ ఎండి చెరుకూరి ప్రభాకర్ రావు,వివి చారి, షోరూం హెడ్ మెకానిక్ శంకర్ నాయక్,వీరబాబు, స్పేర్స్ హెడ్ శ్రీనివాస్ వెంకటేశ్వర్లు, టీం లీడర్ మధు,సీనియర్ ఎక్స్యూటివ్ వీరయ్య, నాగార్జున, సీతారాములు, సైదులు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ఎస్ వల్లే బీజేపీకి 'అచ్ఛే దిన్'

### శతాబ్ది ఉత్సవాల్లో మోహన్ భగవత్ వ్యాఖ్య

### రామాలయం నిర్మాణంపై ఆర్ఎస్ఎస్ పట్టుదలగా వ్యవహరించిందని వెల్లడి

### ఆలయ నిర్మాణానికి సహకరించిన పార్టీలు లాభపడ్డాయని వివరణ

దేశంలో బీజేపీ అప్రతిహత విజయాలకు ఆర్ఎస్ఎస్ విధానాలే కారణమని, సంఘ్ వల్లే బీజేపీకి అచ్ఛే దిన్ వచ్చాయని మోహన్ భగవత్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా ముంబైలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండడంతో ఆర్ఎస్ఎస్ కు అచ్ఛే దిన్ వచ్చాయన్న వ్యాఖ్యలపై భగవత్ స్పందించారు. నిజానికి బీజేపీ అధికారంలోకి రావడానికి, ఆ పార్టీకి మంచి రోజులు రావడానికి కారణం ఆర్ఎస్ఎస్ అని చెప్పారు. అయోధ్యలో రామాలయం నిర్మాణం విషయంలో సంఘ్ పట్టుదలగా వ్యవహరించడం, ఈ ఉద్యమానికి సహకరించిన పార్టీలకు ప్రయోజనం కలిగిందని పేర్కొన్నారు.

# ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించు కోవాలి

### ఓటు మీ భవిష్యత్తు

### ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయండి

### పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

### నందికొండ మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి పిలుపు

**నాగార్జునసాగర్ ఫిబ్రవరి 9 ప్రజా జ్యోతి**




నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ఈనెల 11న జరగనున్న ఎన్నికల సందర్భంగా ఓటర్లందరూ తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత అవసరం అర్హులైన ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం ద్వారా సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవచు,ఎటువంటి ఆశలు ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు వేయాలి,ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు,క్యూ లైన్లు మరియు భద్రత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు ఓటు వేయడానికి వచ్చే వారు తప్పనిసరిగా ఓటర్ ఐడి కార్డు లేదా ఎన్నికల కమిషన్ సూచించిన ఏదైనా ఒరిజినల్ ఫోటోతో గుర్తింపు పొందిన కార్డు లేదా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు ముఖ్యంగా యువత మరియు కొత్తగా ఓటు హక్కు పొందిన వారు ఉత్సాహంగా పాల్గొని ఓటు శాతం పెంచేలా కృషి చేయాలని ఆయన కోరారు,అలాగే ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని,శాంతియుత ఎన్నికల నిర్వహణకు సహకరించాలని ఈ సందర్భంగా కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# నల్లగొండలో కారు జోరు

### జోరుగా బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారం

### ఎమ్మెల్సీ కోటిరెడ్డి ,కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి పలు డివిజన్లలో రోడ్ షోలు

### అడుగడుగున జనప్రభంజనం..

### కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ల మీద ఉన్న వ్యతిరేకత బీ ఆర్ ఎస్ కు కలిసొచ్చే అవకాశం.

### ప్రచారం లో బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలి

### నల్లగొండ కార్పొరేషన్ అభివృద్ధి మా లక్ష్యం

### మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి

**నల్గొండ ఫిబ్రవరి 9(ప్రజా జ్యోతి)**



బి ఆర్ ఎస్ అభ్యర్థులలో ఎక్కువ మంది కొత్తవారు కావటం జనరల్ స్థానాలలో ముగ్గురు దళితులకు పదకొండు స్థానాలలో వెనుకబడిన వర్గాలవారికి ప్రాధాన్యత ఇవ్వడం అలాగే తొమ్మిది స్థానాలు ముస్లిం అభ్యర్థులకివ్వడం ఆయా వర్గాలవారిలో సంతృప్తి నిచ్చింది. నల్లగొండ నగర పాలక సంస్థ ఎన్నికల చివరి రోజు ప్రచారంలో నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి,17, 11,13, 6,30,31,32,33, 35, డివిజన్ లలో.. సుడిగాలి పర్యటన జరిపారు. అన్ని డివిజన్లలోనూ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని బిఆర్ఎస్ పార్టీకి తమ మద్దతు పలికారు. కంచెర్ల ప్రచారం చేసిన అన్ని డివిజన్లోనూ కోలాటాలు డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. కంచర్ల తమ ప్రసంగాలలో తాను ఎమ్మెల్యే గా కేసీఆర్ నాయకత్వంలో నల్లగొండకు 1500 కోట్ల రూపాయల నిధులు తెచ్చి నల్లగొండ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని. ఆ అభివృద్ధి మీ కళ్ళ ఎదుట కనిపిస్తున్నదని కానీ గత రెండున్నర సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక మంత్రి... నల్లగొండ అభివృద్ధికి చేసింది ఏమీ లేదని, పైగా తాము మంజూరు చేయించిన, నల్లగొండ అభివృద్ధి నిధులను ప్రాధాన్యత లేని పనులకు మళ్ళించి వారి అనుయాయులకు కాంట్రాక్టు ఇప్పించుకున్నారని దానితో ఉదయసముద్రం ట్యాంక్ బండ్ గా అభివృద్ధి, చారిత్రాత్మక పానగల్ దేవాలయల అభివృద్ధి, శిల్పారామం, నల్లగొండ గడియారం సెంటర్ లో కళాభారతి నిర్మాణాలు ఆగిపోయావని అందుకే నల్లగొండ అభివృద్ధి ని కాంక్షించే ప్రజలందరూ అలోచించి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు.



# నల్లగొండ అభివృద్దే నా ధ్యేయం

## రాష్ట్ర రోడ్డు,భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో విస్తృత ప్రచారం



**నల్గొండ టౌన్ ఫిబ్రవరి 9 (ప్రజా జ్యోతి)**





నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రోడ్లు, భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు.ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా సోమవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల 14, 15, 16,17, 3 డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా మిగిలి ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సీసీ రోడ్డును పూర్తి చేయడంతో పాటు సమస్యలు లేని కాలనీలుగా తీర్చిదిద్దారని అన్నారు. డివిజన్లో ప్రతి కాలనీకి 24 గంటలు తాగునీరు వచ్చే విధంగా ఇప్పటికే చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అన్ని విధాలుగా అభివృద్ధి జరుగుతుందని మరోసారి మంత్రి స్పష్టం చేశారు.

# ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారు..

## సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలి

## 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదు

## 420 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జయశంకర్ భూపాలపలి**

సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నాంపల్లి ఫోరెన్సిక్ ల్యాబ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఓటుకు నోటు కేసు సాక్ష్యాలను కాల్చేశారని ఆరోపిం చారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేటీఆర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. అనుచిత వ్యాఖ్యలు చేసే సీఎం రేవంత్‌రెడ్డికి పోలింగ్ కేంద్రంలోనే బుద్ధి చెప్పాలని అన్నారు. 420 హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. భూపాలపల్లి సింగరేణిని ఆగం చేసేందుకు చూస్తున్నారని ఆరోపణలు చేశారు. తులం బంగారం, రూ.4వేల పెన్షన్ వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయాలని అన్నారు. కేసీఆర్ పథకాలు తీసుకుంటున్న వాళ్లు బీఆర్ఎస్‌కు ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఇవ్వాళ, రేపు మద్యం, డబ్బులు పంచి ఓట్లు వేయించుకోవాలని చూస్తారని ఎద్దేవా చేశారు. మరోసారి మోసపోయి భస్మాసుర చేయి లాంటి కాంగ్రెస్‌కు ఓటు వేయొద్దని సూచించారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధిని పట్టించుకోలేదని ఆగ్రహించారు. 12ఏళ్లలో తెలంగాణకు బీజేపీ నయాపైసా పనిచేయలేదని ఫైర్ అయ్యారు.

### కేటీఆర్ పర్యటనలో ఉద్రిక్తత..

జయశంకర్ భూపాలపల్లిలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి కేటీఆర్ వచ్చారు. ఆయన పర్యటనలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కేటీఆర్ కార్నర్ మీటింగ్ సందర్భంగా సామాజిక కార్యకర్త, దివంగత రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగించారు. కేటీఆర్ కార్నర్ మీటింగ్ నేపథ్యంలో రాజలింగమూర్తి ఫ్లెక్సీ తొలగింపుపై బంధువులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ తండ్రి ఫ్లెక్సీని కావాలనే బీఆర్ఎస్ నేతలు తొలగించారంటూ రాజలింగమూర్తి కుమార్తె ఆరోపించారు. ఈ క్రమంలో రాజలింగమూర్తి కుమార్తె రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. మా నాన్నను బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, గండ్ర వెంకటరమణారెడ్డి, హరిబాబు కలిసి హత్య చేశారని ఆమె ఆరోపించారు.

# తెలంగాణలో హత్యలు, దారుణాలు పెరిగాయి..

## సీఎం రేవంత్‌పై డీకే అరుణ ధ్వజం

**మహబూబ్‌నగర్**

సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ( తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, హత్యలు, దారుణాలు పెరిగిపోయాయని ధ్వజమెత్తారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత ట్యాక్స్‌లు పెంచేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమవుతోందని ఆరోపించారు. రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వ లేదని చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమవుతోందని విమర్శించారు.

### కేంద్ర నిధులు అవసరం..

మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గంతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నానని అరుణ తెలిపారు. అన్ని మున్సిపాలిటీల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ హైకమాండ్ ఆదేశాల మేరకు ప్రచారం నిర్వహించానని చెప్పుకొచ్చారు. మహబూబ్‌నగర్ కార్పొరేషన్, భూత్‌పూర్, జడ్చర్ల మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు అవసరముందని ఎంపీ అన్నారు.

# పెరిగిన బంగారం, వెండి ధరలు...

## హైదరాబాద్‌లో తులం బంగారం రూ.1,60,000

## హైదరాబాద్‌లో రూ.2,70,000 పలుకుతున్న కిలో వెండి

## కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతుతో బంగారం, వెండికి డిమాండ్

## ఫ్యూచర్ మార్కెట్‌లోనూ పెరిగిన ధరలు

**హైదరాబాద్,**

బంగారం, వెండి ధరలు మళ్లీ పెరిగాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,60,000, వెండి కిలో ధర రూ.2,70,000 వద్ద ఉన్నాయి. ఖరీదైన ఈ లోహాల ధరలు ఇటీవల భారీ దిద్దుబాటుకు గురయ్యాయి. బంగారం ధరలు రూ.1,80,000 నుంచి భారీగా పతనమై తర్వాత కాస్త కోలుకుంది. వెండి ధర అయితే దాదాపు సగం పతనమైంది. దీంతో కనిష్ఠాల వద్ద కొనుగోళ్ల మద్దతు లభిస్తోందని బులియన్ మార్కెట్ నిపుణులు అంటున్నారు.దీనికి ఇటీవల డాలర్ పతనం కావడం కూడా కారణమని చెబుతున్నారు. చైనా సెంట్రల్ బ్యాంకు వరుసగా 15వ నెల కూడా పెద్ద మొత్తంలో బంగారాన్ని కొనుగోలు చేయడంతో డిమాండ్ బాగా పెరిగిం దని అంటున్నారు. ఈ వారం వెలువడనున్న అమెరికా ఉద్యోగ, ద్రవ్యోల్బణ గణాంకాలు బంగారం, వెండి ధరలను ప్రభావితం చేస్తాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి. వెండి దాదాపు 5 శాతం పెరిగింది. ఎంసీఎక్స్‌లో కిలో వెండి మార్చి కాంట్రాక్ట్ రూ.11,000 పెరిగి రూ.2,61,745 పలికింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.2 వేలు పెరిగి రూ.1,57,540 పలికింది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం రూ.5 వేల మార్కు దాటింది.

# తొలి ఎన్నికల బరిలో విజయ్.. రెండు నియోజకవర్గాల నుంచి పోటీ!

## చెన్నైలోని విరుగంబాక్కం, తిరుచ్చి తూర్పు స్థానాలపై విజయ్ గురి

## పట్టణ, ప్రాంతీయ ఓటర్లను ఆకట్టుకునేందుకు పక్కా వ్యూహం

## రెండు స్థానాల్లోనూ అధికార డీఎంకేతోనే విజయ్ ప్రధాన పోటీ

నటుడు, తమిళగ వెట్రి కజగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ తన రాజకీయ అ రంగేట్రానికి పక్కా ప్రణాళికతో సిద్ధమవుతున్నారు. రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని విరుగంబాక్కం, మధ్య తమిళనాడులోని తిరుచ్చి తూర్పు స్థానాల నుంచి ఆయన బరిలోకి దిగనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.ఇది పార్టీ విస్తరణతో పాటు వ్యవస్థాపకుడైన విజయ్‌కు బలమైన ఆరంభం ఇచ్చేందుకు రూపొందించిన వ్యూహమని టీవీకే నేతలు చెబుతు న్నారు. చెన్నైలోని విరుగంబాక్కం నియోజకవర్గం పట్టణ ఓటర్లు, మొదటిసారి ఓటు వేయనున్న యువతలో విజయ్‌కు మంచి ప్రచారం కల్పిస్తుందని అంచనా వేస్తున్నారు.